సాక్షి
పశ్చిమగోదావరి

ఆదివారం । 19 । నవంబర్ । 2023



శ్రీనివాసా.. గోవిందా..

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి రద్దీ కనిపించింది. తూర్పు రాజగోపుర ప్రాంతం, అనివేటి మండపం కిటకిటలాడాయి.



గోపూజా మహోత్సవం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది క్షేత్రంలో కార్తీక మాస సప్తాహ మహోత్సవాల్లో భాగంగా గోపూజా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



నిత్యాన్నదానానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ముత్యాల లక్ష్మీనారాయణ (కొమరవరం) రూ.లక్ష, యిడపలపాటి లక్ష్మీనారాయణ (దూబచర్ల) రూ.1,01,116ను విరాళంగా అందజేశారు.

న్యూస్‌రీల్

కాపులు ఐక్యంగా ముందుకెళ్లాలి



కాపు కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

నరసాపురం: కాపులు ఐక్యంగా ముందుకెళ్లి అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. నరసాపురంలో ఎన్‌ఆర్‌ఐ కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు ఆర్థిక సహకారంతో రూ.1.50 కోట్లతో ఆధునీకరించిన కాపు కల్యాణ మండప ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని కల్యాణ వేదికను ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐ రామ్మోహన్‌నాయుడు పుట్టిన ఊరికి మంచి చేయాలనే తలంపుతో తమ సామాజిక వర్గానికి చెందిన కల్యాణ మండపానికి భారీగా సొమ్ము వెచ్చించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ కాపు కల్యాణ మండపాన్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం ప్రశంసనీయమన్నారు. రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ తన తల్లితండ్రులకు గుర్తుగా ఈ కార్యక్రమం చేపట్టానని చెప్పారు. కాపు సంఘం నేతలు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, చాగంటి సత్యనారాయణ, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి రఘురామారావు, పప్పుల రామారావు, వైకేఎస్, నంద్యాల బాబు, సంకు భాస్కరరావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి దొరయ్య పాల్గొన్నారు.

26 నుంచి వికసిత్ సంకల్ప్ యాత్ర

భీమవరం(ప్రకాశం చౌక్): కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులకు చేరువ చేసేందుకు సంకల్పించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ఈనెల 26 నుంచి జనవరి 26 వరకు జిల్లాలోని పంచాయతీల్లో సాగుతుందని, విజయవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. యాత్ర విధివిధానాలపై శనివారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ప్రచారం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి వాహనాలు జిల్లాకు వస్తున్నాయన్నారు. జిల్లాలో స్వాగత కమిటీ, సాంస్కృతిక కమిటీ, ఉత్సవ కమిటీలను నియమిస్తామన్నారు.

సాంకేతికతతో అద్భుతాలు



నిట్, ఉద్యాన వర్సిటీ విద్యార్థులు

తాడేపల్లిగూడెం: నైపుణ్యం, ఆధునిక సాంకేతికతల మేళవింపుతో అద్భుతాలు సృష్టించవచ్చని ఏపీ నిట్ ఆచార్యులు శంకర్, శ్రీఫణికృష్ణ అన్నారు. శనివారం వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన వర్సిటీలో ఆధునిక సాంకేతికత పాత్ర అనే అంశంపై ఏపీ నిట్, ఉద్యాన వర్సిటీలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో నిట్ అసోసియేట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ పెద్దపాటి శంకర్ మాట్లాడారు. దేశ ప్రగతి విద్యార్థుల భాగస్వామ్యంతో ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పంచుకుంటే మంచి ప్రాజెక్టులు చేపట్టవచ్చని వర్సిటీ డీన్ ఆఫ్ హార్టీకల్చర్ ఏఎస్ పద్మావతమ్మ అన్నారు. విస్తరణ సంచాలకులు ఈ.కరుణశ్రీ మాట్లాడారు. వర్సిటీ పరిశోధన సంచాలకులు నారం నాయుడు, డీఎస్‌ఏ సలోమి సునీత, ఆచార్యులు ఉమాకృష్ణ, ఇమ్మానుయేల్, దొరాజీరావు, రమాదేవి, హర్ష పాల్గొన్నారు.

చెరకు రైతులకు ప్రోత్సాహక ధర

తణుకు: తణుకు ఆంధ్రా సుగర్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న తాడువాయి కర్మాగారంలో 2023–24 గానుగాడు రుతువునకు చెరకు రైతులకు ప్రోత్సాహకమైన చెరకు ధరను నిర్ణయించినట్లు ఆంధ్రా సుగర్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్, అదనపు సెక్రటరీ పీవీఎస్ విశ్వనాథకుమార్ తెలిపారు. సంక్రాంతి పండగ ముందు చెరకు సరఫరా చేసే రైతులకు టన్ను ఒక్కంటికి రూ.3,200, సంక్రాంతి తర్వాత చెరకు సరఫరా చేసే రైతుకు టన్నుకు రూ.150 అదనపు ప్రోత్సాహంతో కలిపి టన్నుకు రూ.3,350 చెల్లించేందుకు ధర నిర్ణయించినట్లు తెలిపారు.

సామాజిక నీరాజనం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును వివరిస్తూ చేపట్టిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు తణుకు ప్రజలు నీరాజనాలు పలికారు. స్వచ్ఛందంగా కదిలి యాత్రకు బ్రహ్మరథం పట్టారు. జగన్ ప్రభుత్వం బడుగులకు చేసిన మేలును మంత్రులు, ప్రజాప్రతినిధులు వివరిస్తుంటే హర్షధ్వానాలు పలికారు. శనివారం తణుకులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు అపూర్వ స్పందన వచ్చింది.

తణుకులో జన జాతర

- సామాజిక సాధికార యాత్రకు అపూర్వ స్పందన
- తణుకులో కదం తొక్కిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు
- వెల్లువెత్తిన సామాజిక చైతన్యం
- జగన్ నినాదాలతో మార్మోగిన సభా ప్రాంగణం
- ప్రభుత్వం చేసిన మేలును వివరించిన నేతలు



సామాజిక సాధికారతకు జై.. తణుకులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు హాజరైన భారీ జన సందోహంలో ఓ భాగం

సాక్షి, భీమవరం/ తణుకు: తణుకులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గం, పరిసర ప్రాంతాల నుంచి గోదావరి వెల్లువలా ప్రజలు తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్ నినాదంతో సభాప్రాంగణాన్ని హోరెత్తించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సామాజిక సాధికార యాత్ర పట్టణంలో ఘనంగా జరిగింది. తణుకు నియోజకవర్గంతో పాటు పరిసర మండలాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు వేలాదిగా తరలివచ్చారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోంశాఖ మంత్రి తానేటి వనిత, గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎంపీలు నందిగం సురేష్, మార్గాని భరత్, సినీనటుడు, ప్రభుత్వ సలహాదారుడు (ఎలక్ట్రానిక్ మీడియా) ఆలీ, ఎమ్మెల్సీ పోతుల సునీత తదితరులు ప్రసంగించారు.

సామాజిక సారథి సీఎం జగన్

నాలుగున్నరేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలుచేసిన పథకాలు.. మాజీ సీఎం చంద్రబాబు వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలను వంచించిన తీరును వివరిస్తూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేసిన ప్రసంగాలు ప్రజలను ఆలోచింపచేశాయి. సంక్షేమ సారథి సీఎం జగన్‌కు అండగా నిలవాల్సిన ఆవశ్యకతకు అద్దం పట్టాయి. అబద్ధాల చంద్రబాబు మాకొద్దంటూ సభికులతో నినాదాలు చేయించారు. తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చకు రావాలని మంత్రి జోగి రమేష్ సవాల్ చేశారు. తెలుగుదేశం పార్టీ 2014లో రైతు, డ్వాక్రా రుణమాఫీ తదితర 640కు పైగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పి ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేయాలంటూ నాటి మేనిఫెస్టో కాపీలను సభికుల ముందు చింపి పారేశారు. సాధికార యాత్రలపై విషప్రచారం చేస్తున్న ఎల్లో మీడియాను తూర్పారబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటే అంత చులకనెందుకంటూ మండిపడ్డారు. సామాజిక సాధికార బస్సు యాత్ర, సభా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్, పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపి, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, టీటీడీ బోర్డు మెంబర్లు మేకా శేషుబాబు, నెరుసు నాగ సత్యం యాదవ్, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగేంద్రకుమార్, జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల తదితరులు పాల్గొన్నారు.



జయహో జగన్.. సభా వేదికపై మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్, చిత్రంలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, తానేటి వనిత, ఎంపీలు బోస్, సురేష్



బస్సుపై నుంచి అభివాదం చేస్తున్న అలీ, మంత్రులు కారుమూరి, చెల్లుబోయిన



పూలే, అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు, మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన

పండగ వాతావరణంలో..

తణుకు పట్టణంలో సీఎం జగన్ ఫ్లెక్సీలు, వైఎస్సార్ సీపీ జెండాలతో పండగ వాతావరణం కనిపించింది. మధ్యాహ్నం 2 గంటలకు నెక్ ఫంక్షన్ హాలు నుంచి యాత్రా స్థలికి నాయకులు చేరుకున్నారు. వేల్పూరు రోడ్డులోని భాష్యం స్కూల్ వద్ద నుంచి వేల్పూరు రోడ్డు, రాజీవ్ చౌక్, కప్పల వెంకన్న సెంటర్ మీదుగా సభాస్థలి వద్దకు యాత్ర చేరుకుంది. దారిపొడవునా రోడ్డుకు ఇరువైపులా జనం బారులు తీరి యాత్రకు బాణసంచా కాల్చులు, పూలవర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. యాత్రలో గుర్రాలు, ఒంటెల ప్రదర్శన, తీన్‌మార్ నృత్యాలు, సాంస్కృతిక కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బస్సుపై నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అగ్ర తాంబూలం

- సామాజిక యాత్రకు ప్రజలు బ్రహ్మరథం
- విలేకరుల సమావేశంలో మంత్రులు కారుమూరి, చెల్లుబోయిన, మేరుగ



మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, చిత్రంలో మంత్రులు చెల్లుబోయిన, మేరుగ

సాక్షి, భీమవరం: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను పెత్తందారుల వద్ద పాలేరుగా చూసే స్థితి నుంచి పదవుల్లో, ఉద్యోగాల కల్పనలో, నవరత్నాల పంపిణీలో అన్నింటా అగ్రతాంబూలం ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. తణుకులో శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా నెక్ కమ్యూనిటీ హాలు వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తొలుత మంత్రి కారుమూరి మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, రాజకీయాలు చూడకుండా అన్ని సామాజిక వర్గాలనూ అక్కున చేర్చుకుని వారి సంక్షేమం కోసం సీఎం జగన్ ఎన్నో పథకాలను అమలుచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 11.10 శాతం ఉన్న పేదరికాన్ని సీఎం జగన్ ఆరు శాతానికి తెచ్చారన్నారు. జీడీపీ రేటులో ఆంధ్ర రాష్ట్రం దేశంలోనే ముందుందన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనతో పేదవర్గాల వారిలో కొనుగోలు శక్తి పెరిగిందని మంత్రి కారుమూరి చెప్పారు. చంద్రబాబు మూడు పర్యాయాల పాలన మొత్తం 'దోచుకో.. దాచుకో.. పంచుకో..' రీతిన సాగిందని విమర్శించారు.

జీవన ప్రమాణాలు మెరుగు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. రూ.2.37 లక్షల కోట్లు డీబీటీ ద్వారా పంపిణీ చేస్తే అందులో దాదాపు 74 శాతం అంటే రూ.1.76 లక్షల కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం వెచ్చించారన్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం 2.07 లక్షల మందికి శాశ్వత ఉద్యోగ అవకాశాలను కల్పిస్తే అందులో 80 శాతం అంటే 1.65 లక్షల మంది ఆయా వర్గాల వారే ఉన్నారన్నారు. టీడీపీ, జనసేన, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మరలా జగన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ఆయా వర్గాల ప్రజలపై ఉందన్నారు.

బాబుకు, పవన్‌కు ఆ అర్హత లేదు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు సామాజిక సాధికారతను ఉచ్ఛరించే అర్హత కూడా లేదన్నారు. గతంలో ఎండమావిగా ఉన్న సామాజిక న్యాయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిండుకుండగా మారిందన్నారు. కులగణన నిర్ణయం టీడీపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్నారు. సాధికార బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే టీడీపీ తన ఎల్లో మీడియాలో అసత్య ప్రచారం చేయిస్తూ శునకానందం పొందుతోందని విమర్శించారు. బీసీలకు కీలక పదవులు ఇస్తే చూసి ఓర్వలేక అచ్చెన్నాయుడు బీసీల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేయడం సిగ్గుచేటన్నారు. టీడీపీ బీసీలకు ఏం చేసిందో.. తమ ప్రభుత్వం ఏం చేసిందో చర్చించేందుకు బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, పోతుల సునీత, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో..

గ్రూప్–1, 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

- నవంబర్ 25వ తేదీన ఏలూరులో సదస్సు
- గెస్ట్ స్పీకర్‌గా సివిల్స్ విజేత బాలాలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్–1,2 పరీక్షలపై అవగాహన కల్పించడం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలో గ్రూప్–1,2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్1,2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్ (www.sakshieducation.com) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులను నిర్వహించనుంది. కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికి తెల్సిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలాలత

ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలాలత గ్రూప్1, గ్రూప్ 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్–1,2 పరీక్షలపై అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 89776 25795 ఫోన్ నంబర్‌కు తమ పేరు, ఫోన్ నంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపగలరు.

ముఖ్య సమాచారం

అవగాహన సదస్సు తేదీ:
నవంబర్ 25, 2023(శనివారం)

వేదిక
టీటీడీ కల్యాణ మండపం, ఆర్‌టీసీ బస్టాండ్ దగ్గర, ఏలూరు.

సమయం
ఉదయం 09:30 నుంచి 12:30 వరకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ : 89776 25795



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08816-221458 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఆచంట	రూ. 605/-
పాలకొల్లు	రూ. 580/-
నరసాపురం	రూ. 845/-
భీమవరం	రూ. 865/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఉండి	రూ. 885/-
తణుకు	రూ. 885/-
తాడేపల్లిగూడెం	రూ. 930/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

19-11-2023

రబీలో ప్రతి ఎకరాకూ సాగునీరిస్తాం

ఏలూరు (మెట్రో): రబీలో సాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. ఏలూరులోని జెడ్పీ సమావేశపు హాలులో శనివారం ఉమ్మడి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య



ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

సమావేశం చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. చైర్‌పర్సన్ మాట్లాడుతూ రబీలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా అధికారులు పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. శివారు భూములకు సైతం పూర్తిస్థాయిలో సాగునీరివ్వాలన్నారు. జగనన్న ఇళ్లు, పాఠశాలల్లో నాడు-నేడు పనులు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, రహదారి నిర్మాణ, మరమ్మతులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్‌కు రెట్టింపు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఆంధ్రా కాలువ డీసిల్టింగ్ చేయడం ద్వారా చింతలపూడిలో మరిన్ని ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ఈ విషయంపై ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రా కాలువ డీసిల్టింగ్‌ను ఉపాధి హామీ పథకంలో చేపడతామన్నారు. రబీ సాగులో కాల్వలు, డ్రెయిన్లలో పూడిక తీసి, షట్టర్ల మరమ్మతులు, తూడు, గుర్రపుడెక్క తొలగించాలని అధికారులను ఆదేశించామన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో వరి వంగడాల ఎంపిక, సాగు విషయాల్లో వ్యవసాయాధికారులు రైతులకు పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బాయిచౌదరి మాట్లాడుతూ పూర్తిగా పాడైన 42 రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), జెడ్పీ సీఈఓ సుబ్బారావు, ఉమ్మడి జిల్లాల అధికారులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము
శ్రీరామపురం, భీమవరం (టౌన్ & మం) ప.గో.జిల్లా

e-Procurement Tender
NIT No.P1/COE/523/2023-52, Dt:21.08.2023
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ ను చూడగలరు. ఇట్లు
కార్యనిర్వహణాధికారి

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: నర్సాపురం IP.No:18/2023
Between
[illegible] ... పిటిషనర్
VS
[illegible] ... రెస్పాండెంట్స్
To
[illegible]
తేది. 08.12.2023 ఉ రోజు ఉదయం 10-30. గంటలకు మీరు స్వయముగా గాని వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీకు అభ్యంతరములు ఉన్నయెడల తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు విషయముపై మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఆదేశాలు మేరకు
వాయిదా తేది. ది.08.12.2023
పాలకొల్లు
ది.17.11.2023
SKRR & I.S.S.మూర్తి,
అడ్వకేట్, పాలకొల్లు

బస్సు ఢీకొని వివాహిత దుర్మరణం

- భర్త, పిల్లలతో కలిసి బైక్‌పై వెళుతూ కిందపడిన వైనం
- తలపై నుంచి బస్సు చక్రం వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం
- ప్రత్తిపాడు వై.జంక్షన్ వద్ద ఘటన



భార్య మృతదేహం వద్ద విలపిస్తున్న భర్త రాము, అంతరచిత్రంలో పుష్ప (ఫైల్)

పెంటపాడు : భర్త, ఇద్దరు చిన్నారులతో కలిసి బైక్‌పై వెళుతూ ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిన ఓ మహిళను వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రత్తిపాడు వై.జంక్షన్ సమీపంలో శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కోనసీమ జిల్లా అంబాజీపేటకు చెందిన కుడిపూడి రాము, పుష్ప (27) ఎనిమిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఆరు, మూడేళ్ల వయస్సున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇదిలా ఉండగా, విజయవాడ వెళ్లేందుకు ట్రైన్ టికెట్ బుక్ చేసుకున్నాడు. అయితే తాడేపల్లిగూడెం నుంచి రిజర్వేషన్ దొరకడంతో అంబాజీపేట నుంచి శనివారం భార్యాపిల్లలతో కలిసి బైక్‌పై బయలుదేరాడు. ప్రత్తిపాడు వద్దకు వచ్చేసరికి బైక్ అదుపు తప్పి భార్య పుష్ప కిందపడిపోగా, అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న అమలాపురం డిపోకు చెందిన ఆర్టీసీ గరుడ బస్సు ముందు చక్రం ఆమె తలపై నుంచి వెళ్లిపోవడంతో తల నుజ్జునుజ్జయి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. అప్పటి వరకు తనతో సరదాగా మాట్లాడిన భార్య కళ్లెదుటే విగతజీవిగా మారడంతో రాము ఆమె మృతదేహంపై పడి గుండెలవిసేలా విలపించాడు. తన కుమారులకు దిక్కెవరంటూ బోరున రోదించాడు. ఎస్సై హరికృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడెం ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్.ఓ.సి.నం.04/2023/ఇ1 తేది.18-11-2023

ఆకివీడు నగర పంచాయితీ

ఆకివీడు నగర పంచాయితీ పరిధిలో షార్టు టెండరు నోటీసు నెం.58/Akvd/Municipal General Funds/2023-24/E1 లోని మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.5.30లక్షలకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు తేది.20-11-2023 నుండి 27-11-2023 వరకు జి.వో.యం.ఎస్.నెం.94 లేదా దాని పై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిస్ట్రరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ www.tender.apeprocurement.gov.in ద్వారా మున్సిపల్ కమీషనర్, ఆకివీడు, నగర పంచాయితీ, పశ్చిమ గోదావరి జిల్లా, (ఫోన్/ఫ్యాక్స్/సెల్‌నెం.08816 252646/85020 80500) వారిని సంప్రదించగలరు.

మున్సిపల్ కమీషనర్,
ఆకివీడు నగర పంచాయితీ

దారి దోపిడీ కేసులో ఇద్దరి అరెస్టు

ఏలూరు టౌన్: పెదపాడు మండలం వట్లూరు సమీపంలో ఈ నెల 13న జరిగిన దారి దోపిడీ కేసులో ఇద్దరు పాత నేరస్తులను అరెస్ట్ చేసినట్లు ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసరావు చెప్పారు. శనివారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 13న రాత్రి 11.30 గంటలకు ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళుతుండగా వట్లూరు సమీపంలోని హేలాపురి సిటీ వద్దకు వచ్చేసరికి తణుకుకు చెందిన నేతల రాజేష్‌కుమార్ అలియాస్ రాజు, కృష్ణా జిల్లా నందివాడకు చెందిన ఇలపర్తి అబ్రహం వారిని అడ్డగించి కళ్లల్లో కారం కొట్టి బంగారపు వస్తువులు, సెల్‌ఫోన్‌లను లాక్కుని పరారయ్యారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించగా, త్రీటౌన్ త్రీటౌన్ సీఐ కోమాకుల శివాజీ ఆధ్వర్యంలో ఎస్‌ఐ మణికుమార్ కేసును దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో అనుమానితులుగా ఉన్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసకుని విచారణ చేయగా, దారి దోపిడీ ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితులిద్దరూ ఈ నెల 10న కైకలూరు సబ్‌జైలు నుంచి విడుదలయ్యారు. మండవల్లిలో బైక్ చోరీ కేసులో రిమాండ్‌లో ఉన్నారు. నేతల రాజేష్‌పై తెలుగు రాష్ట్రాల్లోని పలు స్టేషన్లలో చోరీ కేసులు ఉన్నాయి. నిందితుల నుంచి బంగారు గొలుసు, 20 గ్రాముల బంగారపు బ్రాస్‌లెట్, రెండు ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుల అరెస్టులో ప్రతిభ చూపిన ఎస్సైలు మణికుమార్, జి.అజయ్‌కుమార్, హెచ్‌సీ, కానిస్టేబుళ్లను డీఎస్పీ, ఎస్పీ అభినందించారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు 20 నుంచి ప్రత్యేక డ్రైవ్

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి జిల్లా పరిధిలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలనకు ఈ నెల 20 నుంచి డిసెంబర్ 10 వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేకేవీ బుల్లికృష్ణ చెప్పారు. ఉమ్మడి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక న్యాయసేవా భవన్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి నోడల్ ఆఫీసర్‌గా, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వలంటీర్లు, ఎన్జీవోలు, దిశా సీఐలతో ఒక కమిటీని నియమించారు. వీధి బాల లు, బాలకార్మికుల పునరావాస కల్పనకు కమిటీ కృషి చేస్తుందని బుల్లికృష్ణ తెలిపారు. డీసీపీఓ డాక్టర్ సూర్యచక్రవేణి, డీసీఎల్ పి.శ్రీనివాస్, దిశా సీఐ, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

నిమజ్జనంలో అపశృతి

దెందులూరు: ఉండ్రాజవరంలో శనివారం జరిగిన గౌరీ దేవి నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో ఏటా నాలుగుచవితి రోజు గౌరీ దేవిని మేళతాళాలతో ఊరేగించి నిమజ్జనం చేస్తారు. శనివారం అమ్మవారి నిమజ్జన సమయంలో అదుపు తప్పి చెరువులో పడిపోవడంతో సున్నా గంగాధరరావు మృతి చెందాడు. అయితే మరో ఇద్దరు మహిళలు చెరువులో పడిపోవడంతో గ్రామస్తులు వారిని రక్షించి ఏలూరు ఆస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

విద్యుత్ చౌర్యంపై కేసు

ఏలూరు(ఆర్‌ఆర్‌పేట): చింతలపూడి మండలం అమలాపురంలో విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏలూరు విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్ శనివారం తెలిపారు. అధికారుల దాడుల్లో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వ్యక్తికి రూ.53,902 అపరాధ రుసుము, మరో రూ.3 వేలు జరిమానా విధించారని పేర్కొన్నారు.

హెచ్‌సీఎల్ ఆధ్వర్యంలో డిగ్రీ, ఉద్యోగావకాశాలు

భీమవరం: ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ చదువుతోపాటు ఉద్యోగావకాశాలను హెచ్‌సీఎల్ సంస్థ కల్పిస్తోందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కేవీ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికోసం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోని కళాశాలలను హెచ్‌సీఎల్ టెక్‌బీ బృందం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారన్నారు. విద్యార్థులంతా రిజిస్ట్రేషన్ చేసుకునేలా కళాశాలల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ కోరారు. ఇతర వివరాల కోసం 96429 73350, 77807 54278 ఫోన్ నంబర్లలో సంప్రందించవచ్చన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సీఎల్‌టీ బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది ... [illegible] ... 15.11.2023 తేదీన స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) ముప్పిడి పాల్ రాజు, తండ్రి. [illegible], డి.నెం.72-14-8/9, ఫ్లాట్ నెం.304, [illegible], రాజమండ్రి-533101. 2) ముప్పిడి సుజాత, భర్త. పాల్ రాజు, డి.నెం. 72-14-8/9, ఫ్లాట్ నెం.304, [illegible], రాజమండ్రి-533101. 3) రెడ్డి నారాయణ రావు, తండ్రి. పట్టాభి @ పట్టాభి రామయ్య, డి.నెం.19-765, [illegible] 534222 4) మాదిపల్లి శ్రీనివాస్, తండ్రి. [illegible], డి.నెం.80-16-3/8, [illegible], రాజమండ్రి-533101.	లోన్ అకౌంట్ నెంబరు : RAJA2TF1905280005 కు రూ.1,99,65,155/- ([illegible]) డిమాండ్ నోటీసు తేది.20.05.2023	15.11.2023

రెడ్డి నారాయణ రావు, తండ్రి. పట్టాభి @ పట్టాభి రామయ్య గారు తనఖా చేసిన రిజిస్టర్ దస్తావేజు నెం.3748/2019 ... [illegible] ... ఫ్లాట్ నెం.41, 47 & 48 లోని మొత్తం 1529 చ.గజాలు ... [illegible]

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ... [illegible]

తేది : 15.11.2023, స్థలం : రాజమండ్రి | సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

[illegible] ... 15.11.2023 తేదీన స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) చల్లా కృష్ణ కుమారి, [illegible], భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా. 2) [illegible] 3) [illegible], భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RAJA4TF2111220007 కు రూ.64,46,748/- ([illegible]) డిమాండ్ నోటీసు తేది.03.07.2023	15.11.2023

[illegible] రిజిస్టర్ దస్తావేజు నెం.8673/2021 ... [illegible]

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ... [illegible]

తేది : 15.11.2023, స్థలం : రాజమండ్రి | సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

[illegible] ... 15.11.2023 తేదీన స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) [illegible], డి.నెం.3-215, [illegible]-533251. 2) [illegible], డి.నెం.3-215, [illegible]-533251. 3) [illegible], డి.నెం.5-76, [illegible]-534243. 4) [illegible], డి.నెం.5-76, [illegible]-534243. 5) [illegible], డి.నెం.1-1-25, [illegible], భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RAZOLTF1903210003 కు రూ.39,07,483/- ([illegible]) డిమాండ్ నోటీసు తేది.29.11.2022	15.11.2023

[illegible] రిజిస్టర్ దస్తావేజు నెం.1029/2019 ... నెం.251/2019 ... [illegible]

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ... [illegible]

తేది : 15.11.2023, స్థలం : రాజమండ్రి | సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ ఏలూరు ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో GNT రోడ్డుకు అతి దగ్గరలో DI ఫ్లాట్ 1350 చ॥గ॥ 2 రోడ్ల కార్నర్ స్థలం షెడ్డుతో సహా అమ్మకం. సంప్ర: 9491625715 [P-772810]

■ మీ సమయం వృధా కాకుండ మీకు నచ్చిన చోట ఇళ్ళ స్థలాలు, పొలాలు, షాపులు, విల్లాస్, కమర్షియల్ ప్రొపర్టీస్ ఏదైన వెతికి పెట్టగలము మరియు మీ ఇంటివద్దకి ప్రొపర్టీ టోర్స్ సర్వీస్ కలదు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో అమ్మలన్నా, కొనాలన్నా. సంప్ర: సేఫ్ ప్రొపర్టీస్, 9494620620 [G-955]

■ ఏలూరుకు 5KM గోవన్నపాలెం సెంటర్‌లో వాటర్ ట్యాంక్ సర్కిల్ మధ్యలో య.1.90 సెంట్లు స్థలం, ఇళ్ళ స్థలాలకు విడిగా గాని ఏక మొత్తంగా గాని అమ్మబడును. సంప్ర: 9491625715 [P-772808]

PLOT FOR SALE

■ విజయవాడ దగ్గరలో (విజయవాడ-నూజివీడు) హైవే రోడ్డులో నున్నకి 2 కి.మీ. 1 సెంటు 3 లక్షల 30 వేలు, ఇల్లు కట్టుకో వచ్చు. సంప్ర॥ ఉదయశ్రీ. ✆ 88973 86624, 96422 50628 [B-788243]

■ తాడేపల్లి గూడెం రేడీ టు అక్యుపై తూర్పు ముఖం, పడమర ముఖం, ఉత్తర ముఖం, ప్లాట్స్ అమ్మకానికి కలవు . సంప్ర 9948933333. [C-1263395]

■ ఎర్రచందనం ప్లాంటేషన్‌లో ఇన్వెస్ట్ చేయండి. ప్రత్యేక ఆఫర్‌లో 100చ.గ.+మొక్కలు 1,75000/- మీ పెట్టుబడికి పన్నెండు రెట్లు లాభం పొదిలి - మార్కాపురం మధ్యలో. ✆ 7416161625 [G-330]

FLAT FOR SALE

■ భీమవరం సెయింట్ మేరీస్ హైస్కూల్ ఎదురుగా ఉన్న SR రెసిడెన్సీలో B-2 డబల్ బెడ్‌రూం ఫ్లాట్ (దక్షిణ సింహ ద్వారం) అమ్మకానికి కలదు. S.V. RAO పాలకొల్లు సంప్ర: 7995011725 [P-7779464]

■ భీమవరం 2 టౌన్ సుబ్బరాయుడు గుడి వెనుక వెస్ట్ ఫేసింగ్‌తో గృహ ప్రవేశమునకు సిద్ధముగా 2BHK ప్రీమియం ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలదు. సంప్ర: 7989318133. [C-777409]

HOUSE FOR SALE

■ ఏలూరు - శనివారపు పేట, దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి దగ్గరలో నూతనంగా నిర్మించున్న ఇండివిడ్యూవల్ బిల్డింగ్స్ ఈస్ట్/వెస్ట్ లతో అమ్మకమునకు కలదు. SP కన్‌స్ట్రక్షన్స్ సంప్ర: 9948847689 [P-202]

స్థలం అమ్మబడును

■ వీరవాసరం నుండి మత్స్యపూరి వెళ్ళు రోడ్‌లో 1ఎకరం పొలం అమ్మకమునకు కలదు. సంప్ర: 7386164402. [C-1263392]

Services

BUSINESS OFFER

■ కృష్ణాజిల్లా,మచిలీపట్నంలో రొయ్యల ప్రీ ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్వహణకు ఇన్వెస్టర్స్, స్లీపింగ్ పార్టనర్స్ వెంటనే కావలెను. సంప్ర : 8143897696 [B-1184066]

PAINTINGS

■ ఓన్ బిల్డింగ్స్‌కు, అపార్ట్‌మెంట్స్‌కు పెయింటింగ్, వోర్ పాలిష్, POP సీలింగ్స్ చేయబడును. జిల్లాలో ఎక్కడయిన వర్క్ చేయబడును.సంప్ర: 9290578544 [P-192902]

Wanted

■ ఏలూరు రెడ్డి & రెడ్డి కంపెనీలో పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్, సీనియర్ మెకానిక్ ట్రూ వాల్యూ అవైలేటర్స్ కావలెను. సెల్: 7702273771 [P-772927]

■ విజయవాడకు దగ్గరలో ఉన్న కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఇంజినీర్స్ (సివిల్)లో అనుభవము ఉన్న వారు కావలెను. ✆ 94947 87509. [B-1263170]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ బి.కామ్ చదివి టాలీ మరియు GST నాలెడ్జ్ కల్గిన అనుభవమున్న లేడి అకౌంటెంట్స్ కావలెను. కాంటాక్ట్ ఆడిట్ ఆఫీస్, పాలకొల్లు. సంప్ర: 9346610033. [C-777422]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221920]

www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221873]

■ 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న బయో డీగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు డీలర్లు కావలెను. అతితక్కువ పెట్టుబడి. 7075555953 [G-824719]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, P.G. చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కూడా ఉంది. 88856 83813 [G-76]

■ పేరు పొందిన బేకరీ కంపెనీలో వెస్ట్ గోదావరి జిల్లాలో పనిచేయుటకు ఆసక్తి గల సేల్స్‌మెన్స్, TSI & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్ర : 77383 51695 [V- 11324]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15000- 40000/-, ఫ్రీ రూమ్+భోజనం.Hyd. Ph: 7995365999 [HA-861]

■ విశ్వతేజ హోమ్స్ & డెవలపర్స్ కంపెనీ (వినుకొండ ఏరియా)లో ఫామ్‌ల్యాండ్స్ అమ్మడానికి సేల్స్ టీం కావలెను. Ph: 9951549549 [H-788215]

■ భీమవరంలో చిన్న కిరాణా షాప్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ఎక్కువ, అనుభవం లేని వారికి 8000. టైమింగ్స్: 9:00 AM to 8:30 PM . Ph: 9849887842 [H-193330]

■ ప్రముఖ ట్రావెల్స్‌లో పనిచేయడానికి MALE / FE MALE కావలెను. ఇంటర్నెట్ బ్రౌజింగ్ పై అవగాహన కలిగి ఉండాలి DTP ONLINE APPLICATION పై అవగాహన ఉండాలి. సంప్రదించండి: 9959225566, 9949225566 [P-779465]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ పెదవేగిలో పరిశ్రమకు మరియు గోడౌన్ లీజుకు 100hp విద్యుత్ సౌకర్యంతో 45॥x85॥ మరియు 45॥x45॥ సైజులు గల రెండు షెడ్లు ఎకరం విస్తీర్ణంలో ఉన్నవి. పెదవేగి నుండి రాట్నాలమ్మ దేవాలయం(వయా) ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రోడ్డులో కలదు.సంప్ర: 95507 25464, abhishek.ssmk @gmail.com [P-4]

■ REQUIRED CIVIL CONTRACTORS IRP Infra Tech Pvt Ltd, a leading telecom infrastructure company, is looking for CIVIL CONTRACTORS to execute Civil Foundation works for Telecom Towers and Solar Structures in various parts of Andhra Pradesh. Interested contractors can apply by E-mail to: civilirp23@ gmail. com or contact us at: 79812 72969 91604 42234 [OA-297]

Advertise in Classifieds
Rs. 350/- for 4 lines only
Additional Line Rs. 85/-
Best & Affordable Schemes also available.
Automobile
Education
Real Estate
Services
Wanted
సాక్షి

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆరవల్లిలో వేంచేసియున్న పంచ గ్రామదేవతలు

అత్తిలి: ఆరవల్లి గ్రామ దేవతలు కనకదుర్గమ్మ, మావుళ్లమ్మ, మహంకాళమ్మ, మారెమ్మ, చెవుళ్లమ్మవార్ల ఆలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అమ్మవార్లకు సామూహిక సహస్ర కుంకుమార్చనలు, ఏకాదశ రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెలగల అమ్మిరెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

షష్ఠి ఉత్సవాలకు శ్రీకారం



అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద పందిరి రాట వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

అత్తిలి: అత్తిలి శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి మహోత్సవాలు డిసెంబరులో నిర్వహించనున్నారు. ఆలయం వద్ద చలువ పందిరి ఏర్పాటుకు శనివారం స్తంభం ముహూర్తం చేసారు. ఆలయ ప్రాంగణంలో పందిరి రాటును పాతి ఉత్సవ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో షష్ఠి కమిటీ చైర్మన్ కురెళ్ల ఉమామహేశ్వరరావు, మద్దాల శ్రీనివాస్, యడ్లపల్లి భద్రం, దామిశెట్టి బాబు, అర్చకులు ఐలూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సాగుతో రైతులకు మేలు



ఆర్ఎస్.ప్రసాద్

తాడేపల్లిగూడెం రూరల్: ముందస్తు సాగుతో రైతులకు మేలు చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి కాలువ ఆయకట్టు కింద సుమారు 5800 ఎకరాలు సాగవుతుందని, ఈ ఆయకట్టు కింద రైతులు తక్షణం నారుమడులు పోసుకోవాలన్నారు. ఎంటీయూ 1121 రకాన్ని వేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. బోర్ల కింద సాగు గ్రామాల్లో మినుము వేయని రైతులు నారుమడులు పోసుకోవాలన్నారు. డిసెంబరు 15 నాటికి నాట్లు పూర్తి చేయాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని 34వ వార్డు ఇన్‌చార్జి వట్టి బుజ్జి అన్నారు. పట్టణంలోని 34వ వార్డులో శనివారం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆదేశాలు మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 830 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, డాక్టర్లు కోసూరి రవి కుమార్, అమృత, శ్రావ్య, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఆర్డీఓ చిన్నయ్య

పెంటపాడు: మండలంలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించని జగనన్న హౌసింగ్ లేవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆర్డీఓ చిన్నయ, హౌసింగ్ డీఈ ప్రసాద్‌లు పేర్కొన్నారు. హౌసింగ్ డే పురస్కరించుకుని శనివారం పలు గ్రామాల్లోని జగనన్న కాలనీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంకా నిర్మాణాలు చేపట్టనివారిని గుర్తించి వారికి కార్యాలయం వద్ద అవగాహన సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.1.80 లక్షలకు తోడు ఇస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇంటినిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ ఏఈ శివరామకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు జయరాజు, ప్రసాద్, ఈటీపీఆర్డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

110 మందికి వైద్య పరీక్షలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం జిల్లా చైర్‌పర్సన్ ఈతకోట తాతాజీ సహకారంతో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించారు. జీఎస్ఎల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆసుపత్రి రాజమండ్రి వైద్యులు పర్యవేక్షణలో 110 మందికి వైద్య పరీక్షలు జరిగాయి. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, కె.వేణుబాబు, పాపారావు నాయుడు, జనతా చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, మదన్‌మోహన్ అగర్వాల్, వంగపండు రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రకు విశేష స్పందన

- ఉత్సాహంగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, మహిళలు
- తణుకులో పండుగ వాతావరణం



తణుకులో సభావేదికపై మాట్లాడుతున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



బాబూజగ్జీవన్, డాక్టర్ వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న మంత్రులు

తణుకు టౌన్: తణుకులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు నియోకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి విశేష స్పందన లభించింది. శనివారం తణుకులో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో పాల్గొనేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బస్సులు, ఆటోలు, బైక్‌లపై తరలి వచ్చారు. తణుకు రూరల్ మండలం మండపాక నుంచి మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 300 మోటారు బైక్‌లపై తణుకు ర్యాలీగా తరలి వచ్చారు. తణుకు రూరల్ మండలం దువ్వ నుంచి పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీగా తరలి వచ్చారు. నియోజకవర్గంలోని ఇరగవరం మండల పార్టీ అధ్యక్షుడు కె దుర్గా ప్రసాద్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెనుమత్స సుబ్బరాజు, తదితరుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇరగవరం, రేలంగి గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీగా తణుకు తరలి వచ్చారు. అత్తిలి మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ భరణీ ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీగా తణుకు చేరుకున్నారు.

తణుకులో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు తణుకు పలు గ్రామాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు వేదిక ముందే కూర్చుని సభా కార్యక్రమం ముగిసే వరకూ చిరునవ్వుతో ప్రసంగాల విన్నారు. తణుకులో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా తణుకులో శుక్రవారం రాత్రి నుంచే పండుగ వాతావరణం నెలకొంది. శనివారం బస్సు యాత్రం తణుకులో ప్రారంభించినప్పటి నుంచి భారీ బాణసంచా కాల్చారు. అక్కడ నుంచి భారీ ఊరేగింపుగా పార్టీ శ్రేణులు సభాస్థలికి చేరుకున్నారు. మార్గమధ్యంలో నాలుగు చోట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బస్సుయాత్ర పొడవునా మహిళలే...

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలలో మహిళలలకు ఇచ్చిన ప్రాధానాన్యతను గుర్తుంచుకుని బస్సు యాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సభావేదిక ముందు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైస్ చైర్మన్ మారిశెట్టి శశిశంకర్, తణుకు నియోజకవర్గ పరిశీలకులు మంతెన యోగేంద్రబాబు, ఎంపీపీలు మక్కా సూర్యనారాయణ, రుద్రా ధనరాజు, కొప్పిశెట్టి మంగతాయారు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, జెడ్పీటీసీలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, అడ్డాల జానకి, పంపన అంజిబాబు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, తణుకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, యూత్ అధ్యక్షుడు చేశెట్టి లలితా శంకర్, నత్తా, భాను, కారుమంచి యోహాన్, మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, కాకర్ల విశాలాక్షి, మెట్ల కిరణ్మయి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు హబీబుద్దీన్, సుద్దుల పాండుపాల్గొన్నారు.

అలరించిన ప్రదర్శనలు

సైడ్‌లైట్స్

- సభావేదికపై కళాకారుడు మిమిక్రీ నాని నిర్వహించిన ప్రదర్శన విశేషంగా అలరించింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై బుర్రకథ కళాకారుల ప్రదర్శన అలరించింది.
- సామాజిక సాధికార బస్సు యాత్ర పురస్కరించుకుని తణుకులోని రోడ్లన్నీ వైఎస్సార్ సీపీ జెండాలు, సీఎం జగన్ కటౌట్లతో నింపివేశారు.
- వేల్పూరు రోడ్డులోని భాష్యం స్కూలు నుంచి ప్రారంభమైన బస్సు యాత్రలో భాగంగా గుర్రాలు, ఒంటెలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
- బస్సు యాత్ర పొడవునా ఏర్పాటుచేసిన వేదికలపై చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులవిందుగా నిలిచాయి.
- సభావేదిక వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన మంత్రులు, నాయకులపై పూలవర్షం కురిపించారు.
- బస్సు యాత్రలో భాగంగా కొయ్య కర్రలతో కళాకారులు చేసిన ప్రదర్శన హైలెట్‌గా నిలిచింది.
- దీపావళి మరలా వచ్చిందా అన్నచందంగా తణుకులో శనివారం బాణసంచా కాల్పులతో దద్దరిల్లింది.యువత కేరింతలతో సందడి చేశారు.



చిన్నారుల నృత్య ప్రదర్శన



రాజభటుల వేషధారణలో గుర్రాలతో కళాకారులు



సభకు హాజరైన ప్రజానీకం



బైక్ ర్యాలీగా తరలివస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పేరు మార్పు

పిల్లి నాని తండ్రి లేటు పిల్లి ఆనంద్ డోర్. నెం.2-30-5 ఎస్.సి. హాస్టల్ వెనుక పాతవూరు తణుకు ప॥గో॥జిల్లా, A.P 534211. నా పేరు పిల్లి నాని పాస్‌పోర్ట్ లోనెం.P5221572 నేలపాటి నాని తండ్రి నేలపాటి ఆనందం అని తప్పుగా పడినది. ఇకనుండి నా యొక్క అన్ని వ్యవహారాలలో పిల్లి నాని తండ్రి లేటు పిల్లి ఆనంద్ అని తెలియజేయడమైనది.

బహిరంగ ప్రకటన

SCHEDULE OF THE PROPERTY

Item No.1: Registered Partition deed dated 08-05-2016 document No.2676/2016 ... West Godavari district, present East Godavari district, Nidadavole Sub District, Nidadavole mandal, Korumamidi gram panchayat and village ...

Item No.2: Registered gift settlement deed dated ... West Godavari district, present East Godavari district, Nidadavole Sub District, Nidadavole mandal, Korumamidi gram panchayat and village ...

... తాడేపల్లిగూడెం - 534101. పశ్చిమ గోదావరి జిల్లా. సెల్ : 99 ...

కెనరా బ్యాంక్ Canara Bank | తణుకు బ్రాంచ్ (2776), తణుకు. ఫోన్: 8331015660, 08819-220511

బంగారు నగల వేలం ప్రకటన

... 04-12-2023 ... 04-12-2023 ... 3:00 ...

లోన్ అకౌంట్ నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
[illegible]	[illegible]	82.70 గ్రా॥

... 04-12-2023 ... రూ.25,000/- ... ఫోన్:8331015660

తేది: 19.11.2023, ప్రదేశం: తణుకు | సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

ఉత్సాహంగా గ్రంథాలయ వారోత్సవాలు

పెంటపాడు: విద్యార్థులు, పురాతన నాణేలు, స్టాంపుల సేకరణ పట్ల ఆసక్తిని పెంచుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని తహసీల్దార్ జీవీ శేషగిరిరావు పేర్కొన్నారు. పెంటపాడు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని పలు దేశాల తపాల బిళ్లలు, నాణేలు, కరెన్సీ, చరిత్రకు సంబంధించి పలు చిత్ర విశేషాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, గ్రంథాలయ అధ్యక్షులు కర్రి వరహాలరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రదర్శన ను విద్యార్థులతో తిలకించి మాట్లాడారు. దేశ నాగరికత, చరిత్ర, ఆచార వ్యవహారాలు, వాణిజ్య, వ్యాపారాలు, తదితర విషయాలపై సమగ్ర సమాచారం పురాతన వస్తువుల వల్ల తెలుస్తుందన్నారు. వీటి ద్వారా ఎంతో విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవచ్చన్నారు. పెదవేగి మండలం ఎంపీయూపీ పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు బండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బత్తిన శ్రీనివాస్, పార్టీ నాయకులు నల్లమిల్లి విజయానందరెడ్డి, కాసారపు శ్రీను, లైబ్రేరియన్ మహ్మద్ జుల్ఫికర్ ఆలీ, ఉపాధ్యాయులు ఆచార్యులు, కుదుళ్ల నారాయణరావు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో వ్యాసరచన పోటీలో పాల్గొన్న బాలబాలికలు

ఇష్టంతో చదువుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని పలువరు వక్తలు పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాధ్యాన్యత, చదువడం మా కిష్టం అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా గరికిపాటి బాపయ్య శర్మ, ప్రత్తి వీరాస్వామి, ఎన్.సాల్మన్ రాజు, జాన్‌బాబు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

అత్తిలి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అత్తిలి శాఖా గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కె సత్యవాణి, అస్మాత్ తునిషాబేగం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. గ్రంథాలయాధికారి డి కృష్ణారావు, గ్రామీణ గ్రంథపాలకుడు హెచ్ వీఆర్ కిశోర్‌బాబు, మహాలక్ష్మి, దానకృష్ణ, పావని, ఎం శ్రీదేవి పాల్గొన్నారు.

గౌరీదేవికి కలశాభిషేకం



అమ్మవారికి కలశాభిషేకం కోసం నదీ జలాలు ఊరేగింపుగా తీసుకెళుతున్న ముత్తయిదువులు


పెంటపాడు: పెంటపాడు గ్రామ ఇలవేల్పు గౌరీదేవి అమ్మవారి వార్షిక ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం ముత్తయిదువులతో అమ్మవారికి భారీ కలశాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నదీ జలాలతో ప్రత్యేకించి పూజలు చేసి అమ్మవారిని 108 కలశాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలు, బాణసంచా, ఉత్సవ ప్రచార సామగ్రితో అమ్మవారి కలశాల ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి ఆలయం వద్ద హోమాలు నిర్వహించారు. వెలమ సంక్షేమ సంఘం, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ పూజలు ఘనంగా జరిగాయి.

నేటి నుంచి ప్రత్యేక పూజలు

సుమారు నెల రోజులపాటు జరిగే గౌరీదేవి అమ్మవారి ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివారం నుంచి నెలాఖరు వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి గోపూజ, మండపారాధన, పంచగవ్య ప్రాసన, నక్షత్రహోమం, చండీ హోమం, రాత్రి సమయంలో యంత్రార్చనలు నిర్వహిస్తామన్నారు. 20న రాత్రి జనార్ధనస్వామి కల్యాణం 23న సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో వరాహ, లక్ష్మినరసింహస్వామివారి కల్యాణం, 27న శివ కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు తెలిపారు. గౌరీదేవి నూతన ఆలయ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ రూ.కోటి నిధులు అందించేందుకు సుముఖత వ్యక్తం చేయడంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఏఎంసీ చైర్మన్‌కు సత్కారం

పెంటపాడు: ఇటీవల ఎన్నికైన తాడేపల్లిగూడెం ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, అలంపురానికి చెందిన డైరెక్టర్ దెందుకూరి సూర్యనారాయణరాజు(సూరిబాబు)లను శనివారం రాత్రి అలంపురంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయసలహామండలి చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షులు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. బలహీనవర్గాల ఉన్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందుంటుందన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సూచనలతో నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిష్కరించి ఏఎంసీ ఉన్నతికి పాటు పడాలని ఈ సందర్భంగా నూతన కమిటీకి కైగాల సూచించారు. కార్యక్రమంలో అలంపురం సొసైటీ అధ్యక్షులు కొలనువాడ సత్యనారాయణరాజు(దత్తుడు), దర్శిపర్రు సొసైటీ అధ్యక్షుడు, పార్టీ గౌరవ అధ్యక్షులు గుండు మోగుల సాంబయ్య, పార్టీ నాయకులు పెనుమర్తి తాతారావు, అలంపురం సొసైటీ సభ్యులు పెనుమర్తి కాశీ, రాపాక కుమారి, బేబీ, గోకా వెంకటేశ్వరరావు, గురిజా వెంకటేశ్వరరావు, అలంపురం రైతులు పాల్గొన్నారు. రైతులు పలు సమస్యలను నూతన ఏఎంసీ పాలకవర్గ దృష్టికి తెచ్చారు. ధాన్యం కొనుగోలులో సంచుల కొరత లేకుండా చూడాలన్న కోరిక మేరకు ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ మాట్లాడుతూ సమస్యలు లేకుండా రైతులకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు.



అలంపురంలో ఏఎంసీ చైర్మన్ సంపత్‌కుమార్, డైరెక్టర్ సూర్యనారాయణరాజుకు సత్కారం

మానవతకు ఫ్రీజర్ బాక్సు బహూకరణ

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామ పరిసర గ్రామాల ప్రజల సౌకర్యార్థం దువ్వ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వర్దినీడి కృష్ణమూర్తి (సాయిరాం మాస్టారు) కుటుంబ సభ్యులు తణుకు మానవత సంస్థకు రూ. 70 వేలు విలువైన ఫ్రీజర్ బాక్సును అందజేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఏ బాలాజీ తెలిపారు. శనివారం దువ్వలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్సు నిర్వహణ బాధ్యతలను మానవత సంస్థ సభ్యులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి ఆలపాటి సోమేశ్వరరావు, రీజియన్ కన్వీనర్ ఎస్వీ సతీష్ బాబు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ అందజేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కెనరా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం స్పోర్ట్స్ కిట్టును బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ వ్యవస్థాపకులు అమ్మెంబాల్ సుబ్బారావుపాయ్ 118వ జయంతి సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యాతో పాటు మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని ఆలోచనతో స్పోర్ట్స్ కిట్‌ను ప్రధానం చేశామని తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కే.చంద్రశేఖర్‌రావు, ఎన్‌సీసీ అధికారి కేవీ గణపతిరావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

తాడేపల్లిగూడెం (టీఓసీ): మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత అలవాటు పడవద్దని సైకాలజిస్ట్ టి.గంగాధర్ అన్నారు. దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మిత్ర అవుట్ రీచ్ అండ్ డ్రాప్ ఇన్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరానగర్‌లోని ఏపీఎస్ఎస్ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలు, కౌమార దశలో సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కౌమార దశలో ఆకర్షణలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కోఆర్డినేటర్ పి.అంజినిదేవి, ఓఆర్‌డబ్ల్యూ పి.మోహన్, పీర్ ఎడ్యుకేషన్ ఎస్.కృష్ణ, ప్రధాన ఉపాధ్యాయురాలు వి.కుమారి పాల్గొన్నారు.

నన్నయ యూనివర్సిటీ యోగా జట్టు ఎంపిక

తణుకు టౌన్: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ యోగా టోర్నమెంట్, యూనివర్సిటీ ఎంపిక పోటీలను శనివారం తణుకులో నిర్వహించినట్లు జిల్లా అసిస్టెంట్ కోచ్ బీవీజీ నాగేంద్ర తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు జట్టు సభ్యులు యూనివర్సిటీ తరపున పాల్గొంటారని తెలిపారు. శనివారం తణుకులోని ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలో పురుషులు, మహిళల విభాగాలలో విడివిడిగా పోటీలను నిర్వహించి విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఏడుగురు విద్యార్థినులు, ఆరుగురు విద్యార్థులు యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. వీరందరినీ కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, ప్రిన్సిపాల్ కె రామకృష్ణ, కళాశాల పీడీలు ఎం రత్నకుమారి, జీ అబ్బులు చౌదరి, అధ్యాపకులు అభినందించారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కడకట్ల జనతా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వంగపండు రామమోహన్‌రావు, కార్యదర్శి సీహెచ్ జగదీష్, కోశాధికారి జి.హరిబాబు శనివారం తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ శిబిరం ఉంటుందని చెప్పారు.





